క్లుప్తంగా

విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ఆదేశం



గుడివాడ టౌన్: నందివాడ మండలం దండిగాన పూడి గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో పాటు గ్రామం పెరగడంతో విద్యుత్ లైన్ల అవసరం ఉందని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి గ్రామ సర్పంచి జాజుల జ్యోత్స్నదేవి వివరించారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ఆయన నివాసంలో ఎంపీపీ పెయ్యల ఆదాం స్థానికులతో కలిసి ఆమె ఎమ్మెల్యేకు సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన నాని ఎలక్ట్రికల్ ఈఈ రామకృష్ణతో ఫోన్‌లో మాట్లాడారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నిధులను సమకూరుస్తామని తెలిపారు.

ప్లాస్టిక్ నియంత్రణకు కృషి చేద్దాం



గుడివాడ టౌన్: ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ అన్నారు. కళాశాలలో సోమవారం ప్లాస్టిక్ బ్యాగ్ వ్యతిరేక దినోత్సవాన్ని జరిపారు. విద్యార్థులు ప్లాస్టిక్ బ్యాగ్‌ల వాడకం వలన వచ్చే దుష్పరిణామాలను వివరిస్తూ ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. కరస్పాండెంట్ కేఏస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్, యకో క్లబ్ కన్వీనర్ డి.విమలకుమారి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల తాళాలు అందజేత

గుడివాడ టౌన్: పట్టణంలోని అర్హులైన ప్రతి పేదవాని సొంతింటి కల నెరవేరాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం 265 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల తాళాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషన్, మండలి హనుమంతరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, దుద్దు చిన్నా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ పర్యటన

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు మండలంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మంగళవారం పరిశీలించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మండలంలో పర్యటిస్తారు. వివరాలను మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు కళ్లం వెంకటేశ్వరరెడ్డి సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తోట్లవల్లూరు, పాములలంక, బద్రిరాజుపాలెం, చాగంటిపాడు, దేవరపల్లి గ్రామాల్లో పర్యటించనున్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గౌరవం

కైకలూరు(కలిదిండి): విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు గౌరవం పొందవచ్చని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ (ఏపీపీఎస్ఏ) గౌరవాధ్యక్షుడు సీహెచ్ కృష్ణ అన్నారు. కలిదిండి ఎంఈవో 6 సంవత్సరాలు విధులు నిర్వహించి ముదినేపల్లి మండలానికి బదిలీపై వెళ్లిన కొల్లాటి నరేష్‌కుమార్‌ను కలిదిండి శశి హైస్కూల్లో ఘనంగా సోమవారం సన్మానించారు.ఏవీ.కోటేశ్వరరావుఉపాధ్యాయులు కుటుంబరావు, సత్య నారాయణరాజు, నరసింహరావు, సాగర్ శర్మ, సరస్వతి, నాగేశ్వరరావు, సోమేశ్వరరావు ఎ.రఘురామ్, యాకోబు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో మెకానిక్ డే

ముదినేపల్లి రూరల్: మండలంలో మెకానిక్‌డే సోమవారం నిర్వహించారు. స్థానిక గురజ సెంటర్లో టూవీలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్ఐ షణ్ముఖసాయి కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు చిలుకోటి నాగరాజు, ఉపాధ్యక్షుడు మంగినేని బాబ్జి, కార్యదర్శి ఫణి, కోశాధికారి ఎండీ బాజానీ, సులేమాన్, ఇమ్మానియేలు, సురేష్ పాల్గొన్నారు. సింగరాయపాలెం, గురజ సెంటర్లలో మెకానిక్ డే నిర్వహించారు.

11 మంది ఉత్తీర్ణత

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఆఫ్ సైన్సెస్ కాలేజీలోని 11 మంది విద్యార్థులు గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్ (జీపీఏటీ) ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఈ విషయాన్ని సోమవారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు విలేకరులకు తెలిపారు. ఈ పరీక్షలో బీ ఫార్మసీ నాలుగేళ్లు పూర్తి చేసుకున్న బి.మధు కిరణ్ (81వ ర్యాంకు), బి.ప్రణవి (646వ ర్యాంకు), ఎన్.మహేష్ (1,158వ ర్యాంకు), కె.గోపాల్ (2,514వ ర్యాంకు), కె.హర్షిత (4,160వ ర్యాంకు), ఎస్.హరిబాబు(5,822వ ర్యాంకు), ఎం.తేజస్విని(5,737వ ర్యాంకు), కె.విజయ్(6,067వ ర్యాంకు), బీ ఫార్మసీలో మూడేళ్లు చదువుకున్న ఎండీ.గౌషిన్(3,680వ ర్యాంకు), ఎం.నరసింహనాయుడు(5,737వ ర్యాంకు), సిహెచ్.రాంపండు(6,623వ ర్యాంకు) సాధించినట్లు పేర్కొన్నారు. అధ్యాపకులను కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణ, వల్లూరుపల్లి రామకృష్ణ అభినందించారు.

‘జగనన్న సురక్ష’తో అర్హులకు మేలు

కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు



జుఝువరంలో ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే అనిల్‌కుమార్

జుఝువరం (పామర్రు): జగనన్న సురక్ష ద్వారా అర్హతున్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. మండల పరిధి జుఝువరం సచివాలయం వద్ద జగనన్న సోమవారం సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్షతో ఎంతో మంది పేదలకు న్యాయం జరుగుతోందని అన్నారు. అర్హత ఉండి పథకాలు పొందలేని వారికి ఇది ఒక మంచి సదవకాశమని అన్నారు. పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలను అందించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అత్యంత అవసరమగు సర్వీసులు నేరుగా పారదర్శకంగా అందించేందుకు ఈ కార్యక్రమంచేపట్టారన్నారు. అనంతరం అర్హులైన 361 మందికి పలు రకాల ధ్రువీకరణ పత్రాలను కలెక్టర్, ఎమ్మెల్యేల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ పున్నమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, గోవింద్, ఆర్డీవో విజయ్‌కుమార్, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు మండలంలో..

గరికపర్రు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ రోజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు మోర్ల రామచంద్రరావు, నాయకులు నడకుదురు రాజేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, తదితర పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఫలాలు అందరికీ అందాలి
–జిల్లా జేసీ డాక్టర్ అపరాజితాసింగ్

గుడివాడ టౌన్(నందివాడ): లబ్ధిదారులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడానికి మార్గం సుగమం చేయడమే జగనన్న సురక్ష ఉద్దేశమని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితాసింగ్ అన్నారు. సోమవారం నందివాడ మండలం పుట్టగుంట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. లబ్ధిదారులకు కావలసిన 105 పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించిందన్నారు. దీని ప్రయోజనాలు వలంటీర్లు అబ్ధిదారులకు వివరించి వారి సమస్యల పరిష్కారానికి కావలసిన ధ్రువీకరణ పత్రాలను ఈ కార్యక్రమంలో అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆర్.వెంకట్రావు, తహసీల్దార్ వి. భవన్నారాయణ, ఎంపీడీఓ కేవీ కోటేశ్వరరావు, ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్‌లు భాస్కరరెడ్డి, టి.గోపాలకృష్ణ, వైస్ ఎంపీపీ పూడి సుధాకరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.నాగరాజు, ఎ.భాస్కరరావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు: ప్రజలకు మరింత చేరువుగా సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కై కలూరు మండలం శృంగవరప్పాడు, కలిదిండి మండలం పోతుమర్రు గ్రామాల్లో జగనన్న సురక్ష క్యాంపులలో ఆయన ముఖ్యఅతిథిగా సోమవారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన దాదాపు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా సురక్ష కార్యక్రమం ద్వారా అందిస్తామన్నారు. నెల రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం ఆయా కార్యాలయాల వద్ద మొక్కలు నాటారు. తర్వాత అర్హులకు వివిధ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు కురేళ్ల బేబీ, బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టరు నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, సర్పంచ్‌లు ఘంటసాల భాగ్యలక్ష్మి, గొర్ల వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు ఘంటసాల నాగమణి, వైఎస్సార్ సీపీ కైకలూరు మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, తహసీల్దార్లు బి.మురళీకృష్ణ, వంశీ, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీనారాయణ, నాయకులు ఘంటసాల జగన్నాథం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో పాల్గొన్న ఎమ్మెల్సీ

కైకలూరు: అర్హతే ప్రమాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. శృంగవరప్పాడులో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురికి వివిధ ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.

మండవల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకెంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని భైరవపట్నంలో సోమవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము), జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, సర్పంచి సీలపాల రాధా నాగేంద్రరావు, ఎంపీటీసీ నాగదాసి కిరీటి రాజు, దుక్కిపాటి రామారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటరత్నం, వల్లూరి ఆదినారాయణ, బోయిన నాగరాజు, స్పెషల్ ఆఫీసర్ కె బాబ్జీ, తహసీల్దార్ కె రాజ్‌కుమార్, ఎంపీడీఓ టీకె వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమాలు పట్టణంలో సోమవారం కూడా కొనసాగాయి. స్థానిక రాజేంద్రనగర్ సచివాలయం, చెంచుకాలనీలలో సభలు నిర్వహించి లబ్ధిదారులకు కావలసిన పత్రాలను అందజేశారు. స్థానిక చెంచు కాలనీలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ పాల్గొన్నారు. 193 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. జేసీఎస్ కృష్ణమోహన్, గణపతి సూర్జం, రాజాబాబు, స్వరూపరాణి, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు. స్థానిక రాజేంద్ర నగర్‌లో జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఆర్ఐ నాగబాబు, జేసీఎస్ దుద్దు చిన్నా, ఇతర అధికారులు పాల్గొన్నారు. మొత్తం 89 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ముదినేపల్లి రూరల్: జగనన్న సురక్షతో ప్రజాసమస్యలు సత్వరమే పరిష్కరిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని పెదపాలపర్రులో ఎంపీడీవో పీ మల్లీశ్వరీ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకంపై గ్రామసభ సోమవారం నిర్వహించారు. సభలో 385 ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు ఎంపీడీవో మల్లీశ్వరీ తెలిపారు. అనంతరం కార్యక్రమానికి గుర్తుగా ఎమ్మెల్యే అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు మేడేపల్లి నాగదుర్గ, సొసైటీ అధ్యక్షుడు బొప్పన ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, సీలం రామకృష్ణ, అల్లాభక్షు, బొర్రా శేషుబాబు, గంటా కోటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి విజయకుమార్, తహసీల్దార్ కే శ్రీనివాస్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ తదితరులు



శృంగవరప్పాడులో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ



ధ్రువపత్రాలను అందిస్తున్న తహసీల్దార్ రెహ్మాన్ సుల్తానా

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుక

కై కలూరు: సృష్టిలో గురుశిష్యుల బంధం ఎంతో గొప్పదని పరమపూజ్య మహా ప్రేమావతార జైమహా విభోశ్రీ చెప్పారు. గురుపౌర్ణమి సందర్భంగా సీఎన్నార్ గార్డెన్‌లో కైకలూరు ఓమౌజయాః ఏకోపాసన మహా ధర్మం క్షేత్రం ఆధ్వర్యంలో స్వామిజీతో శ్రీద్వాదశ ఆదిత్య శ్రీగురుయజ్ఞం, దివ్య సత్సంగం సోమవారం నిర్వహించారు. వేలాది మంది భక్తులు హాజరయ్యారు. ముందుగా కైకలూరు ఎన్జీవోస్ హోం నుంచి మహాకలి మూల విరాట్ విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ర్యాలీగా సీఎన్నార్ గార్డెన్‌కు భక్తులు ర్యాలీగా వెళ్లారు. ధ్యానంపై పుస్తకాన్ని ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ జయయంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే డీఎన్నార్ సతీమణి వీరాకుమారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కైకలూరు సేవా సమితి సభ్యులు, పాలకమండలి, సేవా సమితి సభ్యులు, పాల్గొన్నారు. భారీ అన్నసమారాధన నిర్వహించారు.



కైకలూరులో హోమ కార్యక్రమంలో స్వామి మహావిభోశ్రీ, ఎమ్మెల్సీ జయమంగళ

షిరిడీ సాయి మందిరంలో..

ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు కైకలూరులోని షిరిడి సాయిబాబా ధ్యానమందిరంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఆటపాక శివాలయం సమీపంలో సాయి మందిరం వద్ద అన్నసమారాధన నిర్వహించారు.ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు, కన్నా మునలయ్య, రామిశెట్టి బుజ్జి, కన్నా ప్రసాద్, సత్యనారాయణ, కన్నా సాంబయ్య, చొప్పాల రాము, సింగంశెట్టి రాము, కడిమి రామయ్య, పత్తి శ్రీనివాసరావు, జవ్వాది శ్రీను, బోయిన రంగా, రామిశెట్టి రాజా, సింగంశెట్టి లక్ష్మీ, నరసింహారావు పాల్గొన్నారు. పల్లెవాడ సాయి మందిరంలో ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ పూజలు చేశారు. సయ్యపరాజు గుర్రాజు,సాయననరేంద్ర,కూనపరెడ్డి బాలాజీ పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక పెద ఎరికపాడులోని శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్చరణల మధ్య బాబా వారికి అభిషేకాలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు బాబా వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు బొప్పన రామారావు-అనసూయ దంపతులు బాబావారికి పట్టు వస్త్రాలు సమర్పించుకున్నారు. అర్చకులు చలమచర్ల మురళీకృష్ణమాచార్యులు గురుపౌర్ణమి విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం కన్వీనర్ పాలడుగు రాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: అంగలూరు జ్ఞానసాయి మందిరంతో పాటు కొతవరం శ్రీ షిరిడీ సాయి మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు.భక్తులు సాయిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు.మందిర అభివృద్ధి కమి టీ చైర్మన్ కానూరిబాలకృష్ణ మోహన్ (బాలు),బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రా మినేని వెంకట కృష్ణ, గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ గుత్తికొండ సుభాష్ చంద్ర బోస్, దుగ్గిరాలఆంజనేయప్రసాద్, నాగవల్లి, తిపిర్నేని రాజా, మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొవ్వ: గురుపౌర్ణమి వైభవంగా నిర్వహించారు. పెదముత్తేవిలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీ కృష్ణాశ్రమంలో ముముక్షు జన మహా పీఠాధిపతులు సీతారామ్ గురుదేవ దంపతులను భక్తులు, పూజించి ఆశీస్సులు అందుకున్నారు. మంత్రిపాలెం, పెదపూడి, కోసూరు, మొవ్వ, నరసన్నపాలెం ఆల యాల్లో గురుపూర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

రావర్ల(పామర్రు): రాపర్ల గ్రామంలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో ఆషాఢమాసం పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం విశేష పూజలు చేశారు. . ఆలయ కమిటీ సభ్యులు కాకర్ల ప్రభాకరరావు, భక్తులు సంధ్యారాణి, రమాదేవి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు సోమవారం నిర్వహించారు. అనంతరం చండీ హోమాన్ని చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దుక్కిపాటి శశిభూషణ్, ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి, కమిటీ ధర్మకర్తలు, ఆలయ అర్చకుడు శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు. సుబ్బిచెరువులోని షిరిడీ సాయి మందిరంలో గురుపౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. సాయికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. సాయిని దర్శించుకున్న భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు కొడాలి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



కైకలూరు బాబా మందిరంలో పూజల్లో ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు

ముదినేపల్లి రూరల్: మండలంలోని బాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీహరిపురం సెంటర్లోని బాబా ఆలయంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ వైఎస్సార్ సీపీ నేతలు పలువురు పూజలు చేశారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, పార్టీ నేతలు సీలం రామకృష్ణ, బొర్రా శేషుబాబు, తాడంకి రాజేష్, పేతు రాజా, దివి సతీష్ పాల్గొన్నారు. పెయ్యేరు శివారు రంగాపురం, వైవాక, దేవపూడి, బొమ్మినంపాడు, నరసన్నపాలెం, బాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు.

మండవల్లి: మండవల్లి దత్తపరంపర సహిత శిరిడీ సాయి బాబా మందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం సామూహిక సత్యవ్రతాలు, అనంతరం ఇస్కాన్ టెంపుల్ శ్రీ రాధా వల్లభదాస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గుడివాడ చిట్టిబాబు, బండారు వెంకయ్య, యిన్నా వెంకటేశ్వరరావు, పెరుమాళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

గుడివాడరూరల్: మండలంలోని దొండపాడు గ్రామంలో ఉన్న శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దొండపాడు సాయిసంఘం సభ్యులు పాల్గొన్నారు. బిళ్లపాడు పంచాయతీ ఏరియాలోని చిన ఎరుకపాడు గ్రామంలో శ్రీఅష్టలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టీ బొప్పూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

మకర తోరణం, సింహాసనం బహూకరణ

పామర్రు (తోట్లవల్లూరు): మండల పరిధిలోని యాకమూరు గ్రామంలోని శ్రీసాయిబాబా మందిరానికి గురుపౌర్ణమి సందర్భంగా కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ దంపతులు వారి పెద్ద అల్లుడు చింతకింది సమతా చరణ్‌రెడ్డి, శివకుమారిల సౌజన్యంతో పంచలోహాలతో తయారు చేసిన మకర తోరణం, సింహాసనం సుమారు రూ.1.5 లక్షల విలువ గల వాటిని ఆలయానికి బహూకరించారు. అన్న సమారాధన నిర్వహించామన్నారు. భద్రిరాజుపాలెం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామికి రూ.30 వేలతో చేయించిన పంచలోహ గదను బహూకరించారు. గ్రామంలో నిర్మించిన శివాలయానికి కొమ్మారెడ్డి విజయభాస్కరమ్మ దంపతులు రూ.50 వేలు, హైదరాబాద్‌కు చెందిన సీ సమతా చరణ్‌రెడ్డి, శివకుమారి దంపతులు రూ.50 వేలు, మేఘా ఇంజినీరింగ్ సంస్థ అధిపతి పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారాణి దంపతులు రూ.5 లక్షలను ఆలయ అభివృద్ధికి విరాళంగా ఆలయ వ్యవస్థాపకులైన చాగంటి సాంబిరెడ్డి, ఆళ్ల వెంకటరెడ్డిలకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దాతలను సత్కరించారు. పామర్రులోని శ్రీషిర్డీసాయి మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా విశేషంగా పూజలు చేశారు. భక్తుల చేత సామూహిక సత్యసాయి వ్రతాలను ఆచరింప చేశారు. అనంతరం భక్తులు అన్నదానం నిర్వహించారు.



బాబాకు పంచలోహ మకరతోరణం, సింహాసనం బహూకరించిన దాతలు

జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించండి

కలెక్టర్ రాజాబాబును కోరిన ఎమ్మెల్యే కైలే

చిలకలపూడి(మచిలీపట్నం): పామర్రు నియోజకవర్గ పరిధిలోని పేదలకు పట్టాలు ఇచ్చిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు త్వరితగతిన కల్పించాలని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ పి. రాజాబాబును సోమవారం సాయంత్రం ఆయన చాంబర్‌లో కలిసి పలు సమస్యలపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన లేఅవుట్లకు అప్రోచ్ రహదారులు, లబ్ధిదారులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సదుపాయాలు ఏర్పాటు చేస్తే లబ్ధిదారులు గృహనిర్మాణానికి ముందుకు వస్తారన్నారు. ఇప్పటికే ఆయా లేఅవుట్లలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని చేస్తున్నారని వారికి కావాల్సిన నీరు, విద్యుత్ సౌకర్యం, అంతర్గత రహదారులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో ఇళ్ల నిర్మాణాలకు కేటాయించిన స్థలాన్ని మార్పు చేయాలని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పామర్రు మండలం పసుమర్రు గ్రామంలో కాలువపడి చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందజేయాలన్నారు. అనంతరం పలు సమస్యలపై జేసీ అపరాజితసింగ్, డీఈవో తాహెరాసుల్తానా, డీపీవో నాగేశ్వరనాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సునీతలను కలిసి సమస్యలపై చర్చించారు.



కలెక్టర్ రాజాబాబు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

దత్తాశ్రమంలో వైద్యశిబిరం

మండవల్లి: మండలంలోని లోకుమూడి దత్తాశ్రమంలో స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు సోమవారం సాయంత్రం ప్రారంభించారు. దినేష్ ఆక్వా ట్రేడర్స్ అధినేత బూరుబోయిన శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు పాల్గొని వైద్య శిబిరాన్ని పరిశీలించి, శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

గుడ్లవల్లేరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ (ఐఎఫ్‌పీ), స్మార్ట్ టీవీ అండ్ బైజూస్ కంటెంట్‌పై శిక్షణా కార్యక్రమాన్ని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం నుంచి ప్రారంభించారు. నాగాయలంక, గూడూరు, గుడివాడ మండలాలకు సంబంధించిన 536 మంది ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. ఎంఈఓ జి.గోపాలరావు, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు టి.బాలకృష్ణ, సీహెచ్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టూ వీలర్ మెకానిక్‌లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

పామర్రు: టూ వీలర్ మెకానిక్‌లకు కార్మిక శాఖ ద్వార ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పామర్తి ఆంజనేయులు అన్నారు. మెకానిక్ డే సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అసోసియేషన్ సభ్యులు తమ సమస్యలను పరిష్కరించాలని అర్జీలను సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూ వీలర్స్ వెల్ఫేర్ బోర్డుని ఏర్పాటు చేయాలని, దీని ద్వారా ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా వైద్య సాయం అందించాలన్నారు. మెకానిక్ వృత్తిలోకి వచ్చిన విప్లవాత్మక నూతనం బీఎస్–5, బీఎస్–6, టెక్నాలజీని ప్రభుత్వం ఈ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు నేర్పించాలని అన్నారు. ష్యూరిటీ లేకుండా వడ్డీ లేని రూ.3 లక్షల రుణ సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలని కోరారు. 55 ఏళ్ల దాటిన అర్హులైన మెకానిక్‌లకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ప్రతి నెల కనీసం రూ.5 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని అర్జీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శివ, సెక్రటరీ పీఎన్ దుర్గారావు, కార్యవర్గ సభ్యులు ప్రసాద్, ఏసుబాబు, గంగాధరరావు, తదితరలు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్
- కళాయిగుంటలో గడప గడపకు మన ప్రభుత్వం

కాజ(మొవ్వ): అర్హులైన ప్రతి ఒక్కరికీ ఏ విధమైన తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న లక్ష్యంతో వైఎస్సార్ సీపీ పని చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం మొవ్వ మండలం కాజ గ్రామంలోని సచివాలయం–1 పరిధిలోని కళాయిగుంటలో గడప గడపక మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీలను దాదాపు 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, గ్రామ సర్పంచ్ కొడాలి భవాని, ఎంపీటీసీ పేకేటి వెంకట లక్ష్మీ, ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, ఎంపీడీవో జి.సుధా ప్రవీణ్, సవాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ జోగి రామచంద్రరావు, మర్రిరెడ్డి బాబ్జి రెడ్డి, నాయకులు పేకేటి సీతారామిరెడ్డి, వేల్పూరి వెంకయ్య, కొడాలి నాగరాజు, రాయవరపు రాజేష్, పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే

గుడివాడ టౌన్: పునీత అపోస్తలులు తోమా మరణ దినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఇండియన్ క్రిస్టియన్ డే నిర్వహించారు. క్రీస్తుశకం 25వ సంవత్సరంలో భారత దేశానికి వచ్చిన తోమా 25 సంవత్సరాలు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో సువార్త సేవ చేసి అప్పటి మతచాంధసవాదుల చేతిలో చంపబడటాన్ని క్రైస్తవులు ఖండించారు. వారి పవిత్రతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2021 జూలై 3వ తేదీని ఇండియన్ క్రిస్టియన్ డేగా ప్రకటించారన్నారు. బిషప్ అప్పికట్ల జాషువా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టర్ పాల్, పట్టణ అధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, మద్దా విజయరావు, పీఆర్ దీక్షితులు, మందా సువర్ణ బాబు, జోషి, విజయరాజు, మద్దా శ్రీకాంత్, వెంపటి సైమన్ పాల్గొన్నారు.

రోగులకు రొట్టెల పంపిణీ

కైకలూరు: భారతీయ క్రైస్తవ దినోత్సవం సందర్భంగా కైకలూరు నియోజకవర్గ దేవుని సేవకుల ఆధ్వర్యంలో స్థానిక సీహెచ్‌సీలో రోగులకు, పండ్లు, రొట్టెలను సోమవారం పంపిణీ చేశారు. పాటలు పాడుతూ ర్యాలీగా వెళ్లారు. డాక్టర్ గరుకుముక్కల జాన్ విక్టర్, చిగురుకోట యోహాను, డీకెన్ ఫాదర్ టీ.రవికుమార్, బి.జాన్ వెస్లీ, వి.సుదర్శన్‌రావు, ఆనంద్, పలువురు దేవుని సేవకులు పాల్గొన్నారు.